# నవతరం

తెలుగు దినపత్రిక

పబ్లిషింగ్ : రాజమహేంద్రవరం | సంపుటి : 12 | సంచిక : 26 | RNI NO:APTEL/2018/76747 | బుధవారం 18 - 03 - 2026 | పేజీలు : 04 | వెల : 01 రూ..

Published From: Srikakulam, Parvathipuram Manyam,Vizianagaram,Visakhapatnam,Alluri Sitharama Raju,Anakapalli,Kakinada,East Godavari ,Konaseema,Eluru,West Godavari,NTR,Krishna,Guntur,Bapatla,Nellore,Prakasam,Kurnool,Nandyal,Sri Sathya Sai,YSR,Annamayya,Tirupati,Chittoor






# ఏపీకి భారీ ఊరట

**అదనంగా 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ వచ్చింది: సీఎం చంద్రబాబు**

- నారా చంద్రబాబు నాయుడు ఎల్పీజీపై భరోసా
- అదనంగా 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ చేరింది
- 1.5 రోజుల్లో గ్యాస్ డెలివరీ లక్ష్యం
- పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ విస్తరణపై దృష్టి



**ఆంధ్రప్రదేశ్, నవతరం**

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఊరటనిచ్చే వార్త చెప్పారు. రాష్ట్రానికి అదనంగా 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ అందుబాటులోకి వచ్చిందని, గ్యాస్ నిల్వలపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, సరఫరా, పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ వంటి



# హైదరాబాద్‌లో నీటి వృథా చేస్తే

# రూ॥ 5000 ఫైన్

**ఇలా చేస్తే రూ.5 వేలు ఫైన్, అధికారుల హెచ్చరికలు**

- తాగునీరు వృథా చేస్తే రూ.5000 జరిమానా
- వేసవిలో నీటి కొరతపై అధికారులు హెచ్చరిక
- ఫిర్యాదులకు వాట్సాప్, కస్టమర్ కేర్ నంబర్లు
- జూబ్లీహిల్స్‌లో తనూజ రెడ్డికి ఫైన్ విధింపు

**తెలంగాణ, నవతరం**

హైదరాబాద్ నగరవాసులకు జలమండలి అధికారులు కీలక సూచనలు చేశారు. తాగునీటిని ఎవరైనా వృథా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన జలమండలి అధికారులు.. తాగునీటిని దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలతో రూ.5 వేలు జరిమానా వేశారు. నీటిని వృథా చేస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని అధికారులు హెచ్చరికలు చేశారు. ప్రస్తుతం వేసవికాలం ప్రవేశించడంతో నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఎండాకాలం ప్రారంభంలోనే భానుడి భగభగలు దంచి కొడుతుండటంతో.. జనం అల్లాడిపోతున్నారు.

# తప్పు రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటా

- నారా లోకేశ్ మధ్యాహ్న భోజన నిర్లక్ష్యంపై కఠిన హెచ్చరిక
- మైలవరం పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసి భోజనం పరిశీలన
- లీప్ యాప్, ఐవీఆర్ఎస్ ద్వారా తల్లిదండ్రుల ఫీడ్‌బ్యాక్
- సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థను త్వరలో అమలు నిర్ణయం



**ఆంధ్రప్రదేశ్, నవతరం**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, తప్పు పునరావృతం అయినా కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా

2

# లారిజానీని చంపేశాం

- అలీ లారిజానీ హత మార్చినట్లు ఇజ్రాయెల్ ప్రకటన
- ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు మరింత పెరుగుదల
- ఘోలంరెజా సొలైమానీ కూడా మృతి చెందినట్టు సమాచారం
- మధ్యప్రాచ్యంలో యుద్ధ భయం పెరుగుతోంది

2

**అంతర్జాతీయం, నవతరం**

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఇరాన్ భద్రతా వ్యవహారాల చీఫ్ అలీ లారిజానీని హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ అధికారికంగా ధృవీకరించారు. ఈ పరిణామం మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలను మరింత దట్టం చేస్తోంది. ఇజ్రాయెల్ మీడియా కథనాల ప్రకారం, రాత్రివేళ ఇరాన్‌లోని సీనియర్ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. ఈ దాడిలో లారిజానీతో పాటు ఇరాన్



# చంద్రబాబుపై జగన్ ఫైర్

- వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబుపై డ్రగ్స్ అంశంలో విమర్శలు
- పుట్టా మహేశ్ డ్రగ్స్ కేసుపై జగన్ తీవ్ర ఆరోపణలు
- నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోలేదని విమర్శ
- మహిళల భద్రత, నేరాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం అంటూ ఫైర్

2



**ఆంధ్రప్రదేశ్, నవతరం**

కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంట్ చరిత్రలోనే డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ మొదటి ఎంపీ టీడీపీకి చెందిన పుట్టా మహేశ్ అని విమర్శించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే రాష్ట్రంలో డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతోందని మండిపడ్డారు.

# దత్తత తల్లులకు సుప్రీంకోర్టు ఊరట

- సుప్రీంకోర్టు దత్తత తల్లులకు ఊరట
- సెక్షన్ 60(4) రాజ్యాంగ విరుద్ధం
- పిల్లల సంరక్షణలో తండ్రులకు సమాన హక్కు
- పితృత్వ సెలవులపై చట్టం తేవాలని సూచన

మిగతా 2 పే..



**జాతీయం, నవతరం**

దత్తత తీసుకునే తల్లులకు మెటర్నిటీ సెలవుల విషయంలో ఉన్న ఆంక్షలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. అదే సమయంలో దేశంలో పితృత్వ సెలవులను ఒక సామాజిక భద్రతా ప్రయోజనంగా గుర్తిస్తూ ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి అత్యున్నత న్యాయస్థానం సూచించింది. ఇది దేశవ్యాప్తంగా ఉద్యోగుల హక్కులపై జరుగుతున్న చర్చలో ఒక ముఖ్యమైన పరిణామం. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది. 'సోషల్ సెక్యూరిటీ కోడ్, 2020'లోని సెక్షన్ 60(4)ను రాజ్యాంగ విరుద్ధమని ప్రకటిస్తూ కొట్టివేసింది.

# అగ్నిప్రమాదంలో కాలిపోయిందా?

**తెలంగాణ, నవతరం**

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై సంధించిన విమర్శనాస్త్రాలు సభలో సెగలు పుట్టించాయి. ముఖ్యంగా 'ఆరు గ్యారంటీలు', వాటి చట్టబద్ధతపై ఆయన ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తొలి అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర గవర్నర్ ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తారని హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా ఒక్క గ్యారంటీకి కూడా ఆ దిశగా



2

## మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యులకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ



( నవతరం- ఆత్రేయపురం) మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎల్ఎస్డిజిఎస్) స్థానికీకరణపై వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆత్రేయపురం ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ వెంకట రామన్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, స్థానిక పాలన వ్యవస్థ బలోపేతానికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అత్యంత కీలకమని తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ఈ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడంలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. శిక్షణలో భాగంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ (ఎల్ఎస్డిజిఎస్) ద్వారా గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ఎలా అమలు చేయాలనే అంశంపై వివరణ ఇచ్చారు. అలాగే గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో చేర్చవలసిన 9 ప్రధాన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి, స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించవచ్చని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓలు పి.వి.ఆర్.కె. రాజు, కె. రమేష్ బాబు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామ స్వరూప్, శిక్షణ టి.ఓ.టి.లు యు. చంద్రశేఖర్, కె. యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ పొందారు.

## ప్రభుత్వ నిరంకుశ పాలనపై తీవ్రంగా ఖండించిన డాక్టర్ పినిపే శ్రీకాంత్ ,



(నవతరం-అమలాపురం ) తిరుపతిలో వైఎస్సార్సీపీ మహిళా నేతలపై జరిగిన అమానుష దాడిని మరియు అక్రమ కేసులను ఖండిస్తూ అమలాపురంలో భారీ నిరసన. తిరుపతి గ్రాండ్ రిడ్జ్ హోటల్ వద్ద టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు రాజీనామా డిమాండ్‌తో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మా పార్టీ మహిళా నేతలపై జరిగిన దాడి అత్యంత హేయమైనది.దాడికి గురైన బాధితులపైనే తిరిగి తప్పుడు కేసులు పెట్టడం ఈ ప్రభుత్వ నిరంకుశత్వానికి, కక్షసాధింపు రాజకీయాలకు పరాకాష్ట నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ, మహిళా నేతలపై భౌతిక దాడులకు దిగడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని "తప్పు చేసిన వారిని వదిలేసి, బాధితులపైనే కేసులు పెట్టడం ఏ రకమైన న్యాయం? ప్రభుత్వ అండతో సాగుతున్న ఇటువంటి అరాచకాలను వైఎస్సార్సీపీ చూస్తూ ఊరుకోదు. బాధితులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదని డాక్టర్ పినిపే శ్రీకాంత్, అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ తెలిపారు,

## క్షయ వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. ఎం. వసుంధర**








(నవతరం- రాజమహేంద్రవరం) జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది క్షయ రోగుల సంఖ్య తగ్గిందని, వ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు వార్డు, గ్రామ, పట్టణ ప్రాంతాలు మరియు విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారిణి డా. ఎం. వసుంధర పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులకు టిబి నివారణపై పోస్టర్ ప్రదర్శన మరియు రంగవల్లి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ వసుంధర మాట్లాడుతూ క్షయ వ్యాధి నియంత్రణ కోసం జిల్లాలో 54 మైక్రోస్కోప్ కేంద్రాలు, 25 అధునాతన వ్యాధి నిర్ధారణ చీూూ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్షయ రోగుల కుటుంబ సభ్యులకు వ్యాధి సోకకుండా ఠూ (ముందస్తు జాగ్రత్త మందులు) అందిస్తున్నామని తెలిపారు. టిబి అనుమానితులకు అత్యాధునిక సాంకేతిక ల్యాబ్ యంత్రాలు మరియు పోర్టబుల్ ఎక్స్-రే యంత్రాల ద్వారా నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. క్షయ వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్షయ బాధితులకు అదనపు పోషకాహారం అందించేందుకు కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక సంస్థలు 'నిక్షయ్ మిత్ర'లుగా ముందుకు రావాలని ఆమె కోరారు. అనంతరం పోటీలను ముఖ్య అతిథులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్‌కే, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డా. శ్రీదేవి, రెడ్ క్రాస్ కన్వీనర్ రవితేజ, డీఎన్ఎంఓ డా. హారిక, ఎంఓడిటిసి డా. సౌమ్య తదితరులు పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఎస్ లక్ష్మి సుందరి, ఆర్ట్స్ కళాశాల, సాయి నర్సింగ్, ప్రియదర్శిని నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, ఎన్‌టీఈపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతలూరు నూకాలమ్మ జాతర మహోత్సవం ఘనంగా ప్రారంభం



(నవతరం- ఆలమూరు) డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరులోని శ్రీ నూకాంబికా అమ్మవారి జాతర మహోత్సవాలు నేడు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. నెల రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య జరుగుతున్నాయి. చంటి పిల్లల రక్షక దేవతగా ప్రసిద్ధి చెందిన నూకాలమ్మను దర్శించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులతో తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనడం ఈ జాతర ప్రత్యేకతగా నిలుస్తోంది. జాతరలో భాగంగా 18న తీర్థ మహోత్సవం, 19న ఉగాది ఉత్సవాలు కన్నులపండువగా నిర్వహించనున్నారు. వారపోతలు, తుళ్లు బిళ్ళ, గండ దీపం వంటి ప్రత్యేక మొక్కుబడులు భక్తులు నిర్వర్తిస్తున్నారు. రెండున్నర శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయం పిఠాపురం మహారాజు సహకారంతో నిర్మితమైందని చరిత్ర చెబుతోంది. సంప్రదాయాల నడుమ బుట్ట గరగ, మోదుగు పూల సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఉత్సవాల నిర్వహణకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డు, అధికార యంత్రాంగం సమన్వయంతో భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ఈ ఏడాది నిర్వహించిన వేలంపాటల ద్వారా సుమారు రూ.70 లక్షల ఆదాయం లభించింది. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయగా, అధిక ధరలు వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. జాతర్లకే జాతరగా పేరొందిన చింతలూరు నూకాలమ్మ ఉత్సవాలు భక్తుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయి.

# కూటమి ప్రభుత్వంలో అన్నదాతలకు మేలు.

- పంచ సూత్రాలతో వ్యవసాయం పండగ.
- పలివెల శేరిపాలెంలో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



( నవతరం -కొత్తపేట) రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, పంచ సూత్రాలతో వ్యవసాయం పండగలా మారుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కొత్తపేట మండలం పలివెల సేరిపాలెంలో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతన్నా మీకోసం కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేలను మూడు దఫాలుగా రైతుల ఖాతాల్లో జమ చేసామని తెలియజేశారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో పంచ సూత్రాలతో రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నామని తెలిపారు. నీటి భద్రత కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో పోలవరం వెలిగొండ తదితర ప్రాజెక్టులు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అగ్రిటెక్ లో భాగంగా ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్లు మొదలైనవి సబ్సిడీపై అందిస్తుందన్నారు. డిమాండ్ ఆధారిత పంటల సాగుపై రైతులు ఆ అవగాహన పెంచుకోవాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, వ్యవసాయ ధారిత పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో రైతులను నిలువునా మోసం చేశారన్నారు. ఏడాదికి రూ.7500 మాత్రమే రైతుల ఖాతాలో జమ చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చెప్పింది చెప్పినట్లుగా రూ.20 వేలను పీఎం కిసాన్ పథకంతో కలిపి రైతుల ఖాతాలో జమ చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ధాన్యం సేకరణ నగదు రైతులకు జమ కావడానికి ఆరు నెలల వరకు సమయం పట్టేది అన్నారు. ఇప్పుడు ధాన్యం అమ్మిన వెంటనే 24 గంటల్లో రైతులు ఖాతాలో నగదు జమవుతుందన్నారు. ఈ విధంగా అన్నదాతల అభ్యున్నతికి అవిశ్రాంతంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# నేడే (మార్చి 18) "దివ్యాంగశక్తి" దివ్యాంగులకి ఉచిత బస్సు సౌకర్యం

### ఎనిమిది నియోజకవర్గాల్లో శాసన సభ్యులచే ప్రారంభం - దివ్యాంగులతో సహా పంక్తి భోజనం



(నవతరం - రాజమహేంద్రవరం) రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దివ్యాంగశక్తి పథకం ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని మార్చి 18న బుధవారం ఉదయం 11.30 గంటలకు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వివిధ శాఖల అధికారులతో దివ్యాంగశక్తి పథకం పై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి, దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించనున్నారని వెల్లడించారు. అదే సమయంలో తూర్పు గోదావరి జిల్లాలోని ఎనిమిది నియోజక వర్గాల్లో స్థానిక శాసన సభ్యులు సూచించిన ప్రదేశాల నుంచి బస్సులు ప్రారంభమై దివ్యాంగులతో ప్రయాణం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో 60 నుంచి 80 మంది దివ్యాంగులను గుర్తించి రెండు విడతలుగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. బస్సు ప్రయాణం పూర్తి చేసిన తరువాత దివ్యాంగులకు తగిన భోజన సదుపాయం కల్పించాలన్నారు. అదేవిధంగా మరో బృందంలోని దివ్యాంగులతో స్థానిక శాసన సభ్యులు వారి నివాస ప్రాంతాల్లో లేదా సూచించిన ప్రదేశాల్లో సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొననున్నారని కలెక్టర్ తెలిపారు. ఇందుకు నియోజక వర్గం ప్రత్యేక అధికారులు శాసన సభ్యులు తో కార్యక్రమం యొక్క పూర్తి వివరాలు తెలియ చెయ్యాలని ఆదేశించారు. దివ్యాంగశక్తి ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో కూడా దివ్యాంగులతో కలిసి సహపంక్తి భోజనం నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ వెల్లడించారు. నియోజకవర్గాల వారీగా దివ్యాంగులను గుర్తించి జాబితాలు సిద్ధం చేయాలని, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు, డీఆర్‌డిఏ మరియు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ప్రజా రవాణా అధికారి శాసన సభ్యులు సూచించిన మేరకు అవసరమైన బస్సులను ఆయా ప్రాంతాల్లో సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో వికలాంగుల సంక్షేమ శాఖ, ఆర్టీసీ, డీఆర్‌డిఏ, మెప్మా, మున్సిపల్, మండల అభివృద్ధి, పోలీసు, విద్యా మరియు సమాచార శాఖల అధికారులు పాల్గొని కార్యక్రమం విజయవంతానికి అవసరమైన ఏర్పాట్లపై సమీక్షించారు.

# రాజకీయాల్లో పదవీ విరమణ ఉండదు.. ప్రజల్లో ఉంటేనే మానసిక ప్రశాంతత: మంత్రి కందుల దుర్గేష్

- నిడదవోలు పురపాలక సంఘం 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక పోస్టల్ కవర్, స్టాంప్ ఆవిష్కరణ
- పదవీకాలం ముగిసిన మున్సిపల్ పాలకవర్గానికి అభినందనలు
- వివిధ సంఘాలకు కమ్యూనిటీ హాళ్ల స్థలాల పట్టాల పంపిణీ
- వేసవి దృష్ట్యా ఆర్టీసీ డిపో వద్ద చలివేంద్రం ప్రారంభం



(నవతరం - నిడదవోలు ) నిడదవోలు పట్టణ మున్సిపల్ కౌన్సిల్ హాలులో నేడు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. నిడదవోలు పురపాలక సంఘం 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, కేంద్ర పోస్టల్ శాఖ రూపొందించిన ప్రత్యేక పోస్టల్ కవర్, స్టాంపును మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు.

**పదవీ విరమణ కాదు.. కేవలం విరామం మాత్రమే:మంత్రి కందుల దుర్గేష్** నేటితో నిడదవోలు మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఉద్యోగులకు రిటైర్మెంట్ ఉంటుంది కానీ రాజకీయ నాయకులకు ఉండదు. ఇది పదవీ విరమణ కాదు, కేవలం ఒక చిన్న విరామం మాత్రమే" అని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా పట్టణాభివృద్ధికి కృషి చేసిన మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణను, వైస్ ఛైర్మన్లను మరియు అన్ని పార్టీల కౌన్సిలర్లను ఆయన అభినందించారు. ప్రజల్లో నిత్యం ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, కౌన్సిలర్లు తమ పదవీకాలం ముగిసినా ప్రజల్లోనే ఉండి సేవ చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో పదవుల్లో ఉండటం, కోల్పోవడం సాధారణ అంశం అన్నారు. భవిష్యత్ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆశీర్వదిస్తూ శుభాభినందనలు తెలిపారు.

**అభివృద్ధికి చిరునామాగా నిడదవోలు:మంత్రి కందుల దుర్గేష్** గడిచిన 20 నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వ సహకారంతో సుమారు 140 కోట్ల రూపాయల నిధులతో నిడదవోలును అభివృద్ధి పథంలో నడిపించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. గడిచిన రెండేళ్లలో పలువురు అధికార పార్టీలోకి రావడం వల్ల ఈ మున్సిపాలిటీ జనసేన వశం అయిందని, కూటమిలో జనసేన భాగస్వామ్యంకావడం వల్ల తాను మంత్రిగా ఉండటం వల్ల అభివృద్ధి వేగవంతం చేశామన్నారు. మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ టీంను భవిష్యత్ లో ఇలాగే నడిపించాలని సూచించారు. నిడదవోలు పట్టణాన్ని అన్ని రంగాల్లో సర్వతోముఖంగా అభివృద్ధి చేయడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సమస్యలేమైనా ఉంటే తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సహకారంతో నిధులు వెల్లువూజు తెచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేశానన్నారు. నిడదవోలుకు స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ హోదా సాధించామన్నారు. రాబోయే రోజుల్లో వారి సహకారంతో మరిన్ని నిధులు రాబట్టి, పట్టణాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

**పట్టాల పంపిణీ:** అనంతరం పురపాలక కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. నాయి బ్రాహ్మణ సంఘం, పండ్లు మరియు పూల వర్తకుల సంఘం, పట్టణ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, జ్యోతిర్మయి దివ్యాంగుల సంక్షేమ సంఘాల వారికి కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాల పట్టాలను మంత్రి దుర్గేష్ పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నిడదవోలు పట్టణం 10వ వార్డులో రజకుల కమ్యూనిటీ హాల్ మరమ్మతుల నిమిత్తం రూ.10 లక్షల నిధులు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి కందుల దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజాసేవలో చలివేంద్రం ప్రారంభం** పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్థానిక ఆర్టీసీ డిపో వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. స్వయంగా ప్రజలకు మజ్జిగ, చల్లని తాగునీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కౌన్సిలర్లు, అధికారులు, వివిధ పార్టీల నేతలు, కూటమి నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.








# అత్యంత భక్తి శ్రద్ధలతో జిల్లా స్థాయి ఇఫ్తార్ విందు

## ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు






(నవతరం- రాజమహేంద్రవరం) పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాజమహేంద్రవరంలోని స్థానిక పందిరి ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మరియు కలెక్టర్ కీర్తి చేకూరి కలిసి ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మైనార్టీ సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున హాజరై ఆధ్యాత్మిక వాతావరణంలో ఇఫ్తార్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని తెలిపారు. మైనార్టీల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం అధికారికంగా ఇఫ్తార్ విందు నిర్వహించడం అభినందనీయమన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న ముస్లిం సోదరులపై అల్లా కృప ఉండాలని ఆకాంక్షించారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల సంరక్షణతో పాటు మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాజమహేంద్రవరం నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తున్నట్లు, అదే విధంగా తమ ట్రస్టు ద్వారా పలు కార్యక్రమాలను అంద చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ఆధ్యాత్మికత, నియమనిష్ఠలకు ప్రతీక అని తెలిపారు. ఉపవాస దీక్షల అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదర సోదరీమణులు శాంతి, సామరస్యాలతో ప్రార్థనలు నిర్వహించడం సమాజానికి మంచి సందేశమన్నారు. జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. వై. మేఘా స్వరూప్, జాయింట్ కలెక్టర్, తమ సందేశంలో రంజాన్ మాసం ఆత్మపరిశుద్ధి, దైవభక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాసం మనలో నియమనిష్ఠలను పెంపొందించి సేవాభావాన్ని పెంచుతుందన్నారు. పరస్పర గౌరవం, ప్రేమ, దాతృత్వం వంటి మానవ విలువలను బలపరిచే ఈ పవిత్ర మాసాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజంలో ఐక్యత, సామరస్య వాతావరణం నెలకొల్పేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం సౌభ్రాతృత్వం, సామరస్యానికి ప్రతీక అని తెలిపారు. ఇఫ్తార్ విందులు పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని పేర్కొంటూ జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, అదనపు ఎస్పీ ఎల్ చెంచు రెడ్డి, ఇంచార్జి ఆర్డీవో కె భాస్కర్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ అఫ్సరి, మైనార్టీ మత పెద్దలు మహమ్మద్ అబ్దుల్లా, మహమూద్ జానీ, భాషా నిమ్రా, రెఫిక్ రాజా, షేక్ బషీర్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, ముస్లిం సోదర సోదరీమణులు, పలు శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.









# రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతుల సమస్యలకు ఇంటి వద్దనే పరిష్కారం



(నవతరం - కడియం) రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "రైతన్న మీకోసం" కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం కడియం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ స్వయంగా రైతుల ఇళ్లకు వెళ్లి వారితో ముఖాముఖి మాట్లాడి పంటల పరిస్థితి, సాగు విధానాలు మరియు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ అధికారులు మరియు అనుబంధ శాఖల సిబ్బంది గ్రామంలో ఇంటింటికీ తిరిగి రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని తక్షణ



పరిష్కార మార్గాలను సూచించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ అనుబంధ పథకాలపై అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటు న్నామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం ముఖ్య లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. క్లస్టర్ల వారీగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు గ్రామాలను సందర్శిస్తూ రైతులకు సాంకేతిక సలహాలు అందిస్తున్నారని తెలిపారు. ౹ావీ-ఖ×ుూాచీ, అన్నదాత సుఖీభవ వంటి పథకాల వివరాలను రైతులకు వివరిస్తూ ప్రభుత్వ సహాయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. నీటి భద్రత, పంటల ప్రణాళిక, ఆధునిక సాంకేతికత వినియోగం, ఆహార ప్రాసెసింగ్ మరియు వ్యవసాయాభివృద్ధి అనే ఐదు సూత్రాల వ్యూహంతో రైతన్న మీ కోసం కార్యక్రమం అమలు జరుగుతోందని తెలిపారు. పంట మార్పిడి విధానం మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల వల్ల కలిగే లాభాలను రైతులతో కలెక్టర్ కీర్తి చేకూరి చర్చించారు. లాభసాటిగా ఉన్న పద్ధతులను నిరంతరం కొనసాగించాలని, వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన విధానాలను అనుసరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన మరింత సమాచారం మీ మీ గ్రామాల్లోని రైతు సేవా కేంద్రం (=దీఖ)లో అందుబాటులో ఉంటుందని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.



# వాడపల్లి క్షేత్రంలో మూడవ రోజు అధ్యయనోత్సవాలు వైభవంగా...



నవతరం- ఆత్రేయపురం) కొనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న అధ్యయనోత్సవాలు మూడవ రోజు ఘనంగా కొనసాగాయి. ఉదయం తీర్థ బిందె నదీజలాల సేకరణతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి సమేత లక్ష్మీదేవికి హోమం నిర్వహించారు. నిత్యసేవాకాలంలో దివ్యప్రబంధ పారాయణం భక్తిశ్రద్ధలతో సాగింది. సాయంత్రం గ్రామోత్సవంలో భాగంగా పల్లకీ సేవ, గరుడ, సింహ వాహనాలపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వైభవోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు సారథ్యంలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలి మండలి సభ్యులు సిస్ట కుటుంబరావు, వాడపల్లి సుందర శేషావతారం, అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

Printed by SIRIGIRI VARADARAJU and Published by SIRIGIRI VARADARAJU on behalf of SIRIGIRI VARADARAJU,and Printed at: Kanthi Publications, Door No:2-504/1,Adityanagar colony,Arasavalli, Srikakulam, Andhra Pradesh State,532401, India,Printed and Published and Owned by SIRIGIRI VARADARAJU Door No:18-11-12/1,Krishnanagar, Rajamahendravaram,East Godavari